

గోపాలపట్నం ప్రధాన రహదారిలో డస్ట్ బిన్ల అవశేషాలు



నాడు ఊడిపోయిన డస్ట్ బిన్. నేడు ఇక్కడ లేదు (ఫైల్)



గోపాలపట్నం శ్మశానవాటిక వద్ద కనిపించని డస్ట్ బిన్

ఫోకస్

డస్ట్ బిన్లు కనుమరుగు

- ప్రధాన రహదారుల్లో కనిపించని చెత్త బుట్టలు
- రోడ్లపైనే ఇష్టానుసారంగా చెత్త డంపింగ్
- పట్టించుకోని జీవీఎంసీ అధికారులు



డస్ట్ బిన్ల ఆనవాలు కూడా మిగలని వైనం



గోపాలపట్నం మెయిన్ రోడ్డులోని కల్వర్టుపై పారబోసిన చెత్త, వ్యర్థాలు

గోపాలపట్నం: నగరంలోని రహదారులపై చెత్త వేయకండా ఉండేందుకు పలు చోట్ల జీవీఎంసీ డస్ట్ బిన్లు ఏర్పాటు చేసింది. ఇవి ప్రధాన రహదారుల్లో సుమారు 100 మీటర్లకు ఒకటి చొప్పున అమర్చింది. ఆ తరువాత తడి, పొడి చెత్తలు వేర్వేరుగా వేయాలని ట్విన్ బిన్లు ఏర్పాటు చేసింది. ఇప్పుడు ఇవేవీ కనిపించడం లేదు. వాటి జాడలు కూడా లేవని స్థానికులు చెబుతున్నారు. గోపాలపట్నం ప్రధాన రహదారిలో డస్ట్ బిన్లు కనుమరుగవడంతో చెత్త పోగులు రోడ్లపైనే ఉంటున్నాయి. చాలా మేరకు ఉదయం పూట డస్ట్ బిన్లలో ఉండే చెత్తను జీవీఎంసీ శానిటరీ సిబ్బంది తొలగించి తరలించుకు పోయేవారు. రాత్రి పూట పేరుకుపోయిన చెత్తను డస్ట్ బిన్‌లో వేసేవారు. నేడు ఇవి లేకపోవడం వల్ల రహదారులపైనే ఇష్టానుసారంగా చెత్త వేస్తుండటంతో పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. దుకాణదారులు వ్యర్థాలను రోడ్లపైనే వేసి వెళ్లిపోతుండటంతో రాత్రి వేళ గోపాలపట్నం మెయిన్ రోడ్డంతా దారుణంగా తయారవుతోంది. ఈదురు గాలులు వీస్తే చాలు ఈ వ్యర్థాలు వాహన చోదకుల పాలిట ప్రాణాంతకంగా మారుతున్నాయి.

పర్యవేక్షణ కరువు..

డస్ట్ బిన్ల నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే అవి కనుమరుగవుతున్నాయని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. చాలా మేరకు రహదారుల్లోని డస్ట్ బిన్లు ఊడిపోయి పడిపోవడం వల్ల స్థాన చలనమయ్యాయని చెబుతున్నారు. ఇప్పుడు అవి ఎక్కడున్నాయ తెలియని పరిస్థితి నెలకొందని, దీంతో రోడ్లపైనే చెత్త పేరుకుపోతోందంటున్నారు. ఇలాగైతే స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల లక్ష్యం నెరవేరడం సాధ్యం కాదని విమర్శిస్తున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి డస్ట్ బిన్లు మాయమైన వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాం



మంచినీటి పైపులైన్ పనులు పరిశీలిస్తున్న మధుబాబు

సింధియా: జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీ దరి ఎస్సీకాలనీలో నీటి సరఫరాలో సమస్యపై వైఎస్సార్‌సీపీ పశ్చిమ యూత్ అధ్యక్షుడు మధుబాబు స్పందించారు. అధికారులతో మాట్లాడి ఆ ప్రాంతంలో నీటి సమస్యకు పరిష్కారం చూపే విధంగా కృషి చేశారు.దీనిలో భాగంగా శుక్రవారం జీవీఎంసీ నీటి సరఫరా అధికారులు ఎస్సీకాలనీలో నీటి సమస్యను పరిష్కరించారు.దీంతో కాలనీ వాసులు అధికారులతో పాటు మధుబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మధుబాబు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేకం

డాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయ దాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో కె. శోభారాణి తెలిపారు. రూ.500 చెల్లిస్తే పూజకు ఇద్దరిని అనుమతించనున్నట్టు చెప్పారు.

క్లుప్తంగా

మోదకొండమ్మ పండగ పోస్టర్ ఆవిష్కరణ



పండగ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు

గోపాలపట్నం: జీవీఎంసీ 92వ వార్డు ఇందిరా నగర్‌లో వెలసిన మోదకొండమ్మ పండగ మహోత్సవం జూన్ 17న నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక యువ నాయకుడు పెతకంశెట్టి మౌర్యసింహా, వైఎస్సార్‌సీపీ 92వ వార్డు అధ్యక్షుడు గొర్లె అప్పలస్వామి నాయుడు, టీడీపీ వార్డు అధ్యక్షుడు నారిపిన్ని సత్తిరాజు, బాల సుబ్రహ్మణ్యం , శరగడం సురేష్, ఆలయ కమిటీ సభ్యులు పారిపిన్ని జయశంకర్, కనక కుమార్, బంగారు తులసీరామ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డు దరఖాస్తుదారులకు సూచనలు



సచివాలయంలో దరఖాస్తుదారులకు సూచనలిస్తున్న డీఎస్‌వో భాస్కరరావు

మహారాణిపేట: సివిల్ సప్లయిస్ జిల్లా అధికారి (డీఎస్‌వో) వి.భాస్కరరావు శుక్రవారం నగరంలోని పలు సచివాలయాలను సందర్శించారు. అక్కడ కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసిన వారితో మాట్లాడారు. వారికి సలహాలు, సూచనలు అందజేశారు. రేషన్ కార్డు మంజూరుకు ఏమేం కావాలో అవగాహన కల్పించారు. దండుబజార్ సచివాలయంలో కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసిన వారితో మాట్లాడి పలు సూచనలిచ్చారు.

పోలీసులకు చిక్కిన దొంగ

కూర్మన్నపాలెం: వివిధ చోరీలకు పాల్పడిని దొంగను దువ్వాడ క్రైం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 21న 86 వార్డు సైమన్ నగర్‌లో నివాసముంటున్న ఓ మహిళ సాయంత్రం వాకింగ్ చేస్తుండగా వెనుక నుంచి బైకుపై వచ్చిన రాజేష్ ఆమె మెడలో ఉన్న మూడు తులాల పుస్తెల తాడు తెంపుకొని వెళ్లిపోయాడు. ఆ మహిళ 112కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది. సీపీ ఆదేశాల మేరకు దువ్వాడ క్రైం ఎస్‌ఐ విలియమ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాలను ఉపయోగించిన దువ్వాడ పోలీసు లు శుక్రవారం దువ్వాడ రైల్వే స్టేషన్ దరి మంగళపాలెం వద్ద మాటు వేసి చోరీకి పాల్పడిన రాజేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. కాగా అతడిపై 7 ఏడు క్రిమినల్ కేసులు ఉన్నా యని తెలిపారు. చోరీకి గురైన 3 తులాల బంగారు పుస్తెలతో తాడుతో పాటు గాజువాక కేసుకు సంబంధించి రెండున్నర తులాలు గొలుసు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం భైరిపురానికి చెందిన వ్యక్తిగా నిర్ధారించారు.

పేదలకు భారంగా ప్రైవేటు వైద్యం

- సీఎంకు ఈఏఎస్ శర్మ లేఖ

మహారాణిపేట: ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు చార్జ్ చేస్తున్న ఫీజులు భరించలేక పేద ప్రజలు అప్పులపాలవుతున్నారని, అటువంటి ప్రైవేట్ సంస్థలపై కఠినమైన నియంత్రణ అవసరమని కేంద్ర ప్రభుత్వ విశ్రాంత కార్యదర్శి ఈఏఎస్ శర్మ అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుక్రవారం శర్మ లేఖ రాశారు. ప్రభుత్వ రంగంలో ఆసుపత్రులు, మెడికల్ కళాశాలలు, శిక్షణ సంస్థలను స్థాపించే దిశలో కావాల్సిన నిధులను రాష్ట్రప్రభుత్వం కేటాయించాలని కోరారు. కేజీహెచ్ విషయంలో గత నెల 24న ఒక లేఖ రాశానని గుర్తు చేశారు. అక్కడి వైద్యులు సామాజిక స్పృహతో సేవలందిస్తున్నప్పటికీ.. సౌకర్యాలు లేకపోవడం కారణంగా ఆసుపత్రి ప్రాంగణంలో రద్దీ ఉంటోందన్నారు. దీని వల్ల రోగులు, వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని అందులో ప్రస్తావించినట్లు చెప్పారు. పేద ప్రజలు.. ప్రైవేటు ఆసుపత్రులు వసూలు చేసే ఫీజులు, ఇతర ఖర్చులను భరించలేరన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద పేదలకు ప్రైవేటు ఆసుపత్రులలో ఉచితంగా సౌకర్యాలు లభించే అవకాశం ఉన్నా.. ప్రైవేటు ఆసుపత్రుల్లో అదనంగా ఉండే ఖర్చులు భరించాల్సి వస్తోందన్నారు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న పేద ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యాలు అందించడం లేదని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

మళ్ల విజయప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు



మళ్ల విజయప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పి.వి.సురేష్, అనిల్ తదితరులు

మల్కాపురం: వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆయనకు పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పలువురు పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారిలో పలు వార్డుల కార్పొరేటర్లు పి.వి.సురేష్, బల్లా లక్ష్మణరావు, గుండపు నాగేశ్వరరావు, గులిగిందల కృష్ణ, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాయపురెడ్డి అనిల్‌కుమార్, పలు వార్డుల అధ్యక్షులు రేవళ్ల సత్యనారాయణ, జి.వి.ఎస్.ఎన్.రాజు(కేబుల్ వాసు), గులిగిందల కృష్ణ, భీశెట్టి గణేష్, 60వ వార్డు కార్యకర్తలు ఉన్నారు.

కార్మిక వర్గం నిర్వీర్యానికి కేంద్రం కుట్ర



ప్రసంగిస్తున్న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పైడిరాజు

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కులో కాంట్రాక్టు కార్మికులకు తొలగిస్తుంటే కూటమి ప్రభుత్వం చేష్టలు ఉడిగి చూస్తుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పైడిరాజు ఆరోపించారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు.కూర్మన్నపాలెం కూడలిలో ఉక్కు కార్మికులు చేపట్టిన దీక్షలకు శుక్రవారం ఆ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఎంతో మంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయాలని చూస్తుంటే ఎమ్మెల్యే పల్లా పట్టనట్లు వ్యవహరించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుందనిఆ రోపించారు. దీనిలో భాగంగానే కార్మిక వ్యతిరేక విధానాలను మోదీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పి. చంద్రశేఖర్, ఎం. నాగభూషణ్, మన్మథరావు, ఆనంద్, డి. ఆదినారాయణ, కె. అచ్యుతరావు తదితరులు కేంద్ర ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. అనంతరం కాంట్రాక్టు కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

గెస్ట్ ఫ్యాకల్టీ అవసరమా..?

ఏయూ హెచ్‌వోడీల సమావేశంలో ఇదే చర్చ

విశాఖ విద్య: ఆంధ్రా యూనివర్సిటీలో గెస్ట్ ఫ్యాకల్టీ అవసరం ఏ మేరకు ఉందనేది మరోమారు చర్చకు దారి తీసింది. ఏయూ క్యాంపస్ కాలేజీల ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులతో శుక్రవారం సమావేశమైన వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ వివిధ అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. అంతర్గతంగా జరిగిన సమావేశం కావడంతో వివరాలు గోప్యంగా ఉంచారు. ఈ నెల 28న రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల వైస్ చాన్సలర్లు, రిజిస్ట్రార్‌లతో నిర్వహించే సమావేశానికి సమగ్ర నివేదికలతో హాజరు కావాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఇక్కడి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఏయూలో జరిగిన సమావేశానికి ప్రాధా న్యం సంతరించికుంది. వర్సిటీలోని విభాగాల వారీగా పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీలు లెక్క తీసిన వీసీ రాజశేఖర్ ఒకింత విస్మయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. విభాగాల్లో ఇంతమంది అవసరమా..? అని ప్రశ్నిస్తూనే.. వారిలో బోధనా నైపుణ్యత ఎంత ఉందనేది తెలుసుకునేందుకు మరోమారు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పని చేస్తున్న వారిలో అనుభవజ్ఞులను కొనసాగిస్తూనే.. కొత్తగా తీసుకునేందుకు ఎలా ముందుకెళ్లాలనే దానిపై అందరి అభిప్రాయాలను సేకరించినట్లు సమాచారం. ప్రస్తుతం వర్సిటీలోని అన్ని విభాగాల్లో కలిపి సుమారుగా 400 వరకు గెస్ట్ ఫ్యాకల్టీలు పనిచేస్తున్నారు. వీరిలో కొంతమందిని పద్ధతి ప్రకారం కాకుండా హెచ్‌వోడీలు తమకు నచ్చిన రీతిలో నియమించేశారనే ఫిర్యాదులు సైతం ఉన్నాయి. దీనిపై ఫోకస్ పెట్టిన ప్రస్తుత వైస్ చాన్సలర్.. విభాగాల్లో ఎంతమంది అవసరం..? ఎవరిని ఉంచాలి..? ఎవరిని తీసేయాలనే దానిపై కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయం బయటకు పొక్కడంతో కొంతమంది గెస్ట్ ఫ్యాకల్టీలు అప్పుడే లాబీయింగ్‌లను మొదలుపెట్టారు. వీసీపై ఒత్తిడి తీసుకొచ్చి.. తాము కొనసాగేలా పావులు కదుపుతున్నారు.

సింహగిరిపై ఒడిశా భక్తుల సందడి



పూజలో పాల్గొన్న ఒడిశా భక్తులు

అప్పన్నకు నిత్యకల్యాణం జరిపించిన దానుడు

సింహాచలం: సింహగిరిపై నిత్యకల్యాణం ప్రాంగణం ఒడిశా భక్తులతో కిటకిటలాడింది. ఒడిశాకు చెందిన లక్ష్మీకాంత్‌నాయక్ దాస్ శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి జరిపించిన నిత్యకల్యాణంలో పెద్ద సంఖ్యలో పాల్గొని తరించారు. ముందుగా స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలకు విశేష పూలాలంకరణ చేసి వేదికపై అధిష్ఠింపజేశారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. లక్ష్మీకాంత్ నాయక్ దాస్ వింజామరతో స్వామికి సేవలందించారు. భక్తులకు స్వామి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు. స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, అర్చకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆర్‌ఎంపీలు అల్ట్రాసౌండ్ స్కానింగ్ రిఫర్ చేయవద్దు

మహారాణిపేట: జిల్లాలోని ఆర్‌ఎంపీలు గర్భిణులకు అల్ట్రాసౌండ్ స్కానింగ్ రిఫర్ చేయరాదని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ పూర్ణేంద్రబాబు అన్నారు. గర్భిణులకు ఎవరైనా నాటు వైద్యం చేసినా, ఆర్‌ఎంపీలు వైద్యం చేసినా, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌కు రిఫర్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా వైద్యుల సలహా మేరకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం పొందడం వల్ల మాతా, శిశు మరణాలను నియంత్రించవచ్చని అన్నారు.

రిజిస్ట్రేషన్ తప్పనిసరి..

విశాఖ నగరం, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఆస్పత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్, స్కానింగ్ కేంద్రాలు, ఫెర్టిలిటీ కేంద్రాలు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్–2002 ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం (ఆన్‌లైన్)లో రిజిస్టర్ చేసుకోవాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో తెలిపారు. రిజిస్ట్రేషన్ లేకపోతే అటువంటి కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్ యాజమాన్యాలు http@//clicalesttact.ap.gov.in ద్వారా, స్కానింగ్ కేంద్రాల యాజమాన్యాలు https@//pcpndt.ap.gov.in ద్వారా రిజిస్టర్ చేసుకోవలసిందిగా తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

కూర్మన్నపాలెం : ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకొంది. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. అగనంపూడికి చెందిన కర్రి అప్పలరాజు (37) భార్య అరుణ, పిల్లలు దినేష్, ప్రత్యూషలతో నివాసం ఉంటున్నాడు. ఉక్కు కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్న అప్పలరాజు ఆర్థిక పరిస్థితి బాగోలేక పోవడంతో అప్పులు చేశాడు. తీర్చే మార్గం లేక ఇబ్బందులు పడుతున్నాడు. ఆ విషయంలోభార్యాభర్తలకు తరచూ గొడవలు జరిగేవి. మనస్పర్థలు రావటంతో అరుణ పిల్లలను తీసుకొని మాకవరపాలెం పుట్టింటికి వెళ్లి పోయింది. అప్పటి నుంచి తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. అప్పలరాజు గురువారం రాత్రి తల్లిదండ్రుల వద్దకు వెళ్లి మాట్లాడి తిరిగి తన ఇంటికి వెళ్లిపోయాడు. శుక్రవారం ఉదయం ఏ షిఫ్టుకు వెళ్లాల్సిన అప్పలరాజు డ్యూటీకి రాలేదని తండ్రి కనకారావుకు ఉక్కు అధికారి తెలిపాడు. దీంతో రమణమ్మ కుమారుడు అప్పలరాజు ఇంటికి వెళ్లి తలుపు కొట్టినా తీయక పోవడంతో ఇరుగు పొరుగు వారితో తలుపులు బద్దలు కొట్టించి చూడగా, అప్పలరాజు బెడ్ రూమ్‌లో ఫ్యాన్‌కు చున్నీతో ఉరిపోసుకుని మృతి చెంది ఉన్నాడు. తల్లి రమణమ్మ ఫిర్యాదు మేరకు దువ్వాడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసునమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

వైఎస్ జగన్‌తోనే ప్రజలకు మేలు



వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మల్కాపురం: ఇచ్చిన మాట నిలబెట్టుకునే సత్తా కూటమి నాయకులకు లేదని, తిరిగి వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని పార్టీ 59వ వార్డు అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ అన్నారు. వార్డులోని ములగాడ హౌసింగ్ కాలనీ కొండ ప్రాంతంలో గల వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో గెలిచి రాష్ట్రానికి మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని, వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం రావాలని ప్రార్థిస్తూ పూజలు చేశామన్నారు. కార్యక్రమంలో ఎం.పెంటారావు, సంపత్‌కుమార్, శేఖర్, ఎదుర సత్యనారాయణ, మడక అప్పారావు, అర్జున్, కోరాడ శ్రీను, లోపింటి రమణ, యోగి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులంటే మోదీ సర్కార్‌కు చిన్నచూపు



నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

మల్కాపురం: కార్మికులంటే కేంద్రంలో మోదీ సర్కార్‌కు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి చిన్న చూపని సీఐటీయూ జిల్లా నాయకుడు ఆర్.లక్ష్మణ మూర్తి అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు ఆపాలని డిమాండ్ చేస్తూ మల్కాపురం సీఐటీయూ జోన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హెచ్‌పీసీఎల్ గేటు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమను నమ్ముకుని వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులు జీవిస్తున్నారని, మూడు నెలల నుంచి దశల వారీగా వారిని తొలగిస్తూ వారిని రోడ్డు పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకాలం పరిశ్రమను నమ్ముకుని పనిచేస్తున్న కార్మికులు ఏమైపోయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పరవాలేదన్నారు. మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయం మంచిది కాదని, దానిని మార్చుకోవాలని, లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే!



ప్రమాదకరంగా కాలువ



ప్రమాదకరంగా ఉన్న కాల్వ డక్ట్

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు బాజీ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలి సుసర్ల కాలనీ వైపు వెళ్లే రహదారిలో కాల్వ డక్ట్ ప్రమాదకరంగా ఉంది. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు స్టాపర్లు అడ్డు పెట్టి సుసర్ల కాలనీ వైపు వెళ్లే రహదారిని టూ వీలర్స్‌కు మాత్రమే అనుమతించేవారు. ప్రస్తుతం వాటిని తొలగించారు. సుసర్ల కాలనీ వైపు వెళ్లే రహదారి బాజీ జంక్షన్ వద్ద పెద్ద స్పీడ్ బ్రేకర్ వేశారు. ఉదయం సాయంత్రం వేళలో అటు నుంచి ఇటు నుంచి వెళ్లే వాహనాలతో ఈ రహదారి రద్దీగా మారుతుంది. బాజీ జంక్షన్ వద్ద రహదారి కార్నర్‌లో కాల్వ పై డక్ట్ శ్లాబ్ తీసి ఉండడంతో ద్విచక్ర వాహనదారులు స్పీడ్ బ్రేకర్ ఎక్కించే క్రమంలో వాహనాలను నియంత్రించలేక అదుపుతప్పి గాయాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జోన్– 8 ప్రజా పనుల విభాగం అధికారులు స్పందించి కాల్వపై డక్ట్ వేసి వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు బీచ్ రోడ్డులో యోగా ఈవెంట్

మహారాణిపేట: యోగాంధ్ర వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం ఆర్కే బీచ్ రోడ్డులోని శాశ్వత వేదిక వద్ద జిల్లా స్థాయి యోగా ఈవెంట్ జరగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం పటిష్ఠ ఏర్పాట్లు చేస్తోంది. ఈవెంట్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ హరేందిర ప్రసాద్ పిలుపునిచ్చారు.

నలుగురిని కాపాడిన లైఫ్‌గార్డ్స్



రక్షించిన పర్యాటకులతో లైఫ్‌గార్డ్స్

డాబాగార్డెన్స్: ఆర్కే బీచ్‌లో విషాదం తప్పింది. హైదరాబాద్‌కు చెందిన ఎనిమిది మంది యువకులు సరదాగా గడిపేందుకు బీచ్‌కు వచ్చారు. వారిలో నలుగురు సముద్రంలో మునిగిపోతూ ఉండగా జీవీఎంసీ లైఫ్‌గార్డ్స్ వెంటనే స్పందించి కాపాడారు. జీవీఎంసీ ఇన్‌చార్జి స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు తెలిపిన వివరాలివి. హైదరాబాద్ నుంచి వచ్చిన షబ్బీర్, అబ్బాస్, విద్రస్, హుస్సేన్ అనే యువకులు శుక్రవారం ఉదయం ఆర్కే బీచ్‌లో స్నానానికి దిగారు. అయితే సముద్ర అలల ఉధృతికి వారు నీటిలో మునిగిపోవడం గమనించిన బీచ్ లైఫ్‌గార్డ్స్ ధనరాజు, నవీన్, ఆనంద్, లక్ష్మణరావు, కేపీ వాసు వెంటనే రంగంలోకి దిగారు. నలుగురు యువకులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. అనంతరం వారికి ప్రథమ చికిత్స అందించారు. ఆ తర్వాత వారిని పోలీసులకు అప్పగించారు. పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించిన అనంతరం వారిని పంపించివేశారు.

సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

78932 44734

నంబర్‌ను సంప్రదించండి

డస్ట్ బిన్లు కనుమరుగు

ఫోకస్


గోపాలపట్నం ప్రధాన రహదారిలో డస్ట్ బిన్ల అవశేషాలు


నాడు ఊడిపోయిన డస్ట్ బిన్. నేడు ఇక్కడ లేదు (ఫైల్)


గోపాలపట్నం శ్మశానవాటిక వద్ద కనిపించని డస్ట్ బిన్


డస్ట్ బిన్ల ఆనవాలు కూడా మిగలని వైనం

- ప్రధాన రహదారుల్లో కనిపించని చెత్త బుట్టలు
- రోడ్లపైనే ఇష్టానుసారంగా చెత్త డంపింగ్
- పట్టించుకోని జీవీఎంసీ అధికారులు


గోపాలపట్నం మెయిన్ రోడ్డులోని కల్వర్టుపై పారబోసిన చెత్త, వ్యర్థాలు

గోపాలపట్నం: నగరంలోని రహదారులపై చెత్త వేయకండా ఉండేందుకు పలు చోట్ల జీవీఎంసీ డస్ట్ బిన్లు ఏర్పాటు చేసింది. ఇవి ప్రధాన రహదారుల్లో సుమారు 100 మీటర్లకు ఒకటి చొప్పున అమర్చింది. ఆ తరువాత తడి, పొడి చెత్తలు వేర్వేరుగా వేయాలని ట్విన్ బిన్లు ఏర్పాటు చేసింది. ఇప్పుడు ఇవేవీ కనిపించడం లేదు. వాటి జాడలు కూడా లేవని స్థానికులు చెబుతున్నారు. గోపాలపట్నం ప్రధాన రహదారిలో డస్ట్ బిన్లు కనుమరుగవడంతో చెత్త పోగులు రోడ్లపైనే ఉంటున్నాయి. చాలా మేరకు ఉదయం పూట డస్ట్ బిన్లలో ఉండే చెత్తను జీవీఎంసీ శానిటరీ సిబ్బంది తొలగించి తరలించుకు పోయేవారు. రాత్రి పూట పేరుకుపోయిన చెత్తను డస్ట్ బిన్‌లో వేసేవారు. నేడు ఇవి లేకపోవడం వల్ల రహదారులపైనే ఇష్టానుసారంగా చెత్త వేస్తుండటంతో పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. దుకాణదారులు వ్యర్థాలను రోడ్లపైనే వేసి వెళ్లిపోతుండటంతో రాత్రి వేళ గోపాలపట్నం మెయిన్ రోడ్డంతా దారుణంగా తయారవుతోంది. ఈదురు గాలులు వీస్తే చాలు ఈ వ్యర్థాలు వాహన చోదకుల పాలిట ప్రాణాంతకంగా మారుతున్నాయి.

పర్యవేక్షణ కరువు..

డస్ట్ బిన్ల నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే అవి కనుమరుగవుతున్నాయని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. చాలా మేరకు రహదారుల్లోని డస్ట్ బిన్లు ఊడిపోయి పడిపోవడం వల్ల స్థాన చలనమయ్యాయని చెబుతున్నారు. ఇప్పుడు అవి ఎక్కడున్నాయ తెలియని పరిస్థితి నెలకొందని, దీంతో రోడ్లపైనే చెత్త పేరుకుపోతోందంటున్నారు. ఇలాగైతే స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల లక్ష్యం నెరవేరడం సాధ్యం కాదని విమర్శిస్తున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి డస్ట్ బిన్లు మాయమైన వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాం


మంచినీటి పైపులైన్ పనులు పరిశీలిస్తున్న మధుబాబు

సింధియా: జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీ దరి ఎస్సీకాలనీలో నీటి సరఫరాలో సమస్యపై వైఎస్సార్‌సీపీ పశ్చిమ యూత్ అధ్యక్షుడు మధుబాబు స్పందించారు. అధికారులతో మాట్లాడి ఆ ప్రాంతంలో నీటి సమస్యకు పరిష్కారం చూపే విధంగా కృషి చేశారు.దీనిలో భాగంగా శుక్రవారం జీవీఎంసీ నీటి సరఫరా అధికారులు ఎస్సీకాలనీలో నీటి సమస్యను పరిష్కరించారు.దీంతో కాలనీ వాసులు అధికారులతో పాటు మధుబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మధుబాబు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేకం

డాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయ దాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో కె. శోభారాణి తెలిపారు. రూ.500 చెల్లిస్తే పూజకు ఇద్దరిని అనుమతించనున్నట్టు చెప్పారు.

క్లుప్తంగా

మోదకొండమ్మ పండగ పోస్టర్ ఆవిష్కరణ


పండగ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు

గోపాలపట్నం: జీవీఎంసీ 92వ వార్డు ఇందిరానగర్‌లో వెలసిన మోదకొండమ్మ పండగ మహోత్సవం జూన్ 17న నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక యువ నాయకుడు పెతకంశెట్టి మౌర్యసింహా, వైఎస్సార్‌సీపీ 92వ వార్డు అధ్యక్షుడు గొర్లె అప్పలస్వామి నాయుడు, టీడీపీ వార్డు అధ్యక్షుడు నారిపిన్ని సత్తిరాజు, బాల సుబ్రహ్మణ్యం, శరగడం సురేష్, ఆలయ కమిటీ సభ్యులు పారిపిన్ని జయశంకర్, కనక కుమార్, బంగారు తులసీరామ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డు దరఖాస్తుదారులకు సూచనలు


సచివాలయంలో దరఖాస్తుదారులకు సూచనలిస్తున్న డీఎస్‌వో భాస్కరరావు

మహారాణిపేట: సివిల్ సప్లయిస్ జిల్లా అధికారి (డీఎస్‌వో) వి.భాస్కరరావు శుక్రవారం నగరంలోని పలు సచివాలయాలను సందర్శించారు. అక్కడ కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసిన వారితో మాట్లాడారు. వారికి సలహాలు, సూచనలు అందజేశారు. రేషన్ కార్డు మంజూరుకు ఏమేం కావాలో అవగాహన కల్పించారు. దండుబజార్ సచివాలయంలో కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసిన వారితో మాట్లాడి పలు సూచనలిచ్చారు.

పోలీసులకు చిక్కిన దొంగ

కూర్మన్నపాలెం: వివిధ చోరీలకు పాల్పడిన దొంగను దువ్వాడ క్రైం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 21న 86 వార్డు సైమన్ నగర్‌లో నివాసముంటున్న ఓ మహిళ సాయంత్రం వాకింగ్ చేస్తుండగా వెనుక నుంచి బైకుపై వచ్చిన రాజేష్ ఆమె మెడలో ఉన్న మూడు తులాల పుస్తెల తాడు తెంపుకొని వెళ్లిపోయాడు. ఆ మహిళ 112కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది. సీపీ ఆదేశాల మేరకు దువ్వాడ క్రైం ఎస్ఐ విలియమ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాలను ఉపయోగించిన దువ్వాడ పోలీసు లు శుక్రవారం దువ్వాడ రైల్వే స్టేషన్ దరి మంగళపాలెం వద్ద మాటు వేసి చోరీకి పాల్పడిన రాజేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. కాగా అతడిపై 7 ఏడు క్రిమినల్ కేసులు ఉన్నా యని తెలిపారు. చోరీకి గురైన 3 తులాల బంగారు పుస్తెలతో తాడుతో పాటు గాజువాక కేసుకు సంబంధించి రెండున్నర తులాలు గొలుసు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం భైరిపురానికి చెందిన వ్యక్తిగా నిర్ధారించారు.

పేదలకు భారంగా ప్రైవేటు వైద్యం

- సీఎంకు ఈఏఎస్ శర్మ లేఖ

మహారాణిపేట: ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నొస్టిక్ సెంటర్‌లు చార్జ్ చేస్తున్న ఫీజులు భరించలేక పేద ప్రజలు అప్పులపాలవుతున్నారని, అటువంటి ప్రైవేట్ సంస్థలపై కఠినమైన నియంత్రణ అవసరమని కేంద్ర ప్రభుత్వ విశ్రాంత కార్యదర్శి ఈఏఎస్ శర్మ అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుక్రవారం శర్మ లేఖ రాశారు. ప్రభుత్వ రంగంలో ఆసుపత్రులు, మెడికల్ కళాశాలలు, శిక్షణ సంస్థలను స్థాపించే దిశలో కావాల్సిన నిధులను రాష్ట్రప్రభుత్వం కేటాయించాలని కోరారు. కేజీహెచ్ విషయంలో గత నెల 24న ఒక లేఖ రాశానని గుర్తు చేశారు. అక్కడి వైద్యులు సామాజిక స్పృహతో సేవలందిస్తున్నప్పటికీ.. సౌకర్యాలు లేకపోవడం కారణంగా ఆసుపత్రి ప్రాంగణంలో రద్దీ ఉంటోందన్నారు. దీని వల్ల రోగులు, వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని అందులో ప్రస్తావించినట్లు చెప్పారు. పేద ప్రజలు.. ప్రైవేటు ఆసుపత్రులు వసూలు చేసే ఫీజులు, ఇతర ఖర్చులను భరించలేరన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద పేదలకు ప్రైవేటు ఆసుపత్రులలో ఉచితంగా సౌకర్యాలు లభించే అవకాశం ఉన్నా.. ప్రైవేటు ఆసుపత్రుల్లో అదనంగా ఉండే ఖర్చులు భరించాల్సి వస్తోందన్నారు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న పేద ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యాలు అందించడం లేదని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

మళ్ల విజయప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు


మళ్ల విజయప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పి.వి.సురేష్, అనిల్ తదితరులు

మల్కాపురం: వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆయనకు పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పలువురు పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారిలో పలు వార్డుల కార్పొరేటర్లు పి.వి.సురేష్, బల్లా లక్ష్మణరావు, గుండపు నాగేశ్వరరావు, గులిగిందల కృష్ణ, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాయపురెడ్డి అనిల్‌కుమార్, పలు వార్డుల అధ్యక్షులు రేవళ్ల సత్యనారాయణ, జి.వి.ఎస్.ఎన్.రాజు(కేబుల్ వాసు), గులిగిందల కృష్ణ, భీశెట్టి గణేష్, 60వ వార్డు కార్యకర్తలు ఉన్నారు.

కార్మిక వర్గం నిర్వీర్యానికి కేంద్రం కుట్ర


ప్రసంగిస్తున్న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పైడిరాజు

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కులో కాంట్రాక్టు కార్మికులకు తొలగిస్తుంటే కూటమి ప్రభుత్వం చేష్టలు ఉడిగి చూస్తుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పైడిరాజు ఆరోపించారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు.కూర్మన్నపాలెం కూడలిలో ఉక్కు కార్మికులు చేపట్టిన దీక్షలకు శుక్రవారం ఆ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఎంతో మంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయాలని చూస్తుంటే ఎమ్మెల్యే పల్లా పట్టనట్లు వ్యవహరించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుందనిఆ రోపించారు. దీనిలో భాగంగానే కార్మిక వ్యతిరేక విధానాలను మోదీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పి. చంద్రశేఖర్, ఎం. నాగభూషణ్, మన్మథరావు, ఆనంద్, డి. ఆదినారాయణ, కె. అచ్యుతరావు తదితరులు కేంద్ర ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. అనంతరం కాంట్రాక్టు కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

గెస్ట్ ఫ్యాకల్టీ అవసరమా..?

ఏయూ హెచ్‌వోడీల సమావేశంలో ఇదే చర్చ

విశాఖ విద్య: ఆంధ్రా యూనివర్సిటీలో గెస్ట్ ఫ్యాకల్టీ అవసరం ఏ మేరకు ఉందనేది మరోమారు చర్చకు దారి తీసింది. ఏయూ క్యాంపస్ కాలేజీల ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులతో శుక్రవారం సమావేశమైన వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ వివిధ అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. అంతర్గతంగా జరిగిన సమావేశం కావడంతో వివరాలు గోప్యంగా ఉంచారు. ఈ నెల 28న రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల వైస్ చాన్సలర్లు, రిజిస్ట్రార్‌లతో నిర్వహించే సమావేశానికి సమగ్ర నివేదికలతో హాజరు కావాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఇక్కడి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఏయూలో జరిగిన సమావేశానికి ప్రాధా న్యం సంతరించికుంది. వర్సిటీలోని విభాగాల వారీగా పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీలు లెక్క తీసిన వీసీ రాజశేఖర్ ఒకింత విస్మయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. విభాగాల్లో ఇంతమంది అవసరమా..? అని ప్రశ్నిస్తూనే.. వారిలో బోధనా నైపుణ్యత ఎంత ఉందనేది తెలుసుకునేందుకు మరోమారు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పని చేస్తున్న వారిలో అనుభవజ్ఞులను కొనసాగిస్తూనే.. కొత్తగా తీసుకునేందుకు ఎలా ముందుకెళ్లాలనే దానిపై అందరి అభిప్రాయాలను సేకరించినట్లు సమాచారం. ప్రస్తుతం వర్సిటీలోని అన్ని విభాగాల్లో కలిపి సుమారుగా 400 వరకు గెస్ట్ ఫ్యాకల్టీలు పనిచేస్తున్నారు. వీరిలో కొంతమందిని పద్ధతి ప్రకారం కాకుండా హెచ్‌వోడీలు తమకు నచ్చిన రీతిలో నియమించేశారనే ఫిర్యాదులు సైతం ఉన్నాయి. దీనిపై ఫోకస్ పెట్టిన ప్రస్తుత వైస్ చాన్సలర్.. విభాగాల్లో ఎంతమంది అవసరం..? ఎవరిని ఉంచాలి..? ఎవరిని తీసేయాలనే దానిపై కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయం బయటకు పొక్కడంతో కొంతమంది గెస్ట్ ఫ్యాకల్టీలు అప్పుడే లాబీయింగ్‌లను మొదలుపెట్టారు. వీసీపై ఒత్తిడి తీసుకొచ్చి.. తాము కొనసాగేలా పావులు కదుపుతున్నారు.

సింహగిరిపై ఒడిశా భక్తుల సందడి


పూజలో పాల్గొన్న ఒడిశా భక్తులు

అప్పన్నకు నిత్యకల్యాణం జరిపించిన దానుడు

సింహాచలం: సింహగిరిపై నిత్యకల్యాణం ప్రాంగణం ఒడిశా భక్తులతో కిటకిటలాడింది. ఒడిశాకు చెందిన లక్ష్మీకాంత్‌నాయక్ దాస్ శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి జరిపించిన నిత్యకల్యాణంలో పెద్ద సంఖ్యలో పాల్గొని తరించారు. ముందుగా స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలకు విశేష పూలాలంకరణ చేసి వేదికపై అధిష్ఠింపజేశారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. లక్ష్మీకాంత్ నాయక్ దాస్ వింజామరతో స్వామికి సేవలందించారు. భక్తులకు స్వామి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు. స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, అర్చకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆర్‌ఎంపీలు అల్ట్రాసౌండ్ స్కానింగ్ రిఫర్ చేయవద్దు

మహారాణిపేట: జిల్లాలోని ఆర్‌ఎంపీలు గర్భిణులకు అల్ట్రాసౌండ్ స్కానింగ్ రిఫర్ చేయరాదని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ పూర్ణేంద్రబాబు అన్నారు. గర్భిణులకు ఎవరైనా నాటు వైద్యం చేసినా, ఆర్‌ఎంపీలు వైద్యం చేసినా, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌కు రిఫర్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా వైద్యుల సలహా మేరకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం పొందడం వల్ల మాతా, శిశు మరణాలను నియంత్రించవచ్చని అన్నారు.

రిజిస్ట్రేషన్ తప్పనిసరి..

విశాఖ నగరం, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఆస్పత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్, స్కానింగ్ కేంద్రాలు, ఫెర్టిలిటీ కేంద్రాలు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్–2002 ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం (ఆన్‌లైన్)లో రిజిస్టర్ చేసుకోవాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో తెలిపారు. రిజిస్ట్రేషన్ లేకపోతే అటువంటి కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్ యాజమాన్యాలు http@//clicalesttact.ap.gov.in ద్వారా, స్కానింగ్ కేంద్రాల యాజమాన్యాలు https@//pcpndt.ap.gov.in ద్వారా రిజిస్టర్ చేసుకోవలసిందిగా తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

కూర్మన్నపాలెం : ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకొంది. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. అగనంపూడికి చెందిన కర్రి అప్పలరాజు (37) భార్య అరుణ, పిల్లలు దినేష్, ప్రత్యూషలతో నివాసం ఉంటున్నాడు. ఉక్కు కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్న అప్పలరాజు ఆర్థిక పరిస్థితి బాగోలేక పోవడంతో అప్పులు చేశాడు. తీర్చే మార్గం లేక ఇబ్బందులు పడుతున్నాడు. ఆ విషయంలోభార్యాభర్తలకు తరచూ గొడవలు జరిగేవి. మనస్పర్థలు రావటంతో అరుణ పిల్లలను తీసుకొని మాకవరపాలెం పుట్టింటికి వెళ్లి పోయింది. అప్పటి నుంచి తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. అప్పలరాజు గురువారం రాత్రి తల్లిదండ్రుల వద్దకు వెళ్లి మాట్లాడి తిరిగి తన ఇంటికి వెళ్లిపోయాడు. శుక్రవారం ఉదయం ఏ షిఫ్టుకు వెళ్లాల్సిన అప్పలరాజు డ్యూటీకి రాలేదని తండ్రి కనకారావుకు ఉక్కు అధికారి తెలిపాడు. దీంతో రమణమ్మ కుమారుడు అప్పలరాజు ఇంటికి వెళ్లి తలుపు కొట్టినా తీయక పోవడంతో ఇరుగు పొరుగు వారితో తలుపులు బద్దలు కొట్టించి చూడగా, అప్పలరాజు బెడ్ రూమ్‌లో ఫ్యాన్‌కు చున్నీతో ఉరిపోసుకుని మృతి చెంది ఉన్నాడు. తల్లి రమణమ్మ ఫిర్యాదు మేరకు దువ్వాడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసునమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

నలుగురిని కాపాడిన లైఫ్‌గార్డ్స్


రక్షించిన పర్యాటకులతో లైఫ్‌గార్డ్స్

డాబాగార్డెన్స్: ఆర్కే బీచ్‌లో విషాదం తప్పింది. హైదరాబాద్‌కు చెందిన ఎనిమిది మంది యువకులు సరదాగా గడిపేందుకు బీచ్‌కు వచ్చారు. వారిలో నలుగురు సముద్రంలో మునిగిపోతూ ఉండగా జీవీఎంసీ లైఫ్‌గార్డ్స్ వెంటనే స్పందించి కాపాడారు. జీవీఎంసీ ఇన్‌చార్జి స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు తెలిపిన వివరాలివి. హైదరాబాద్ నుంచి వచ్చిన షబ్బీర్, అబ్బాస్, విద్రస్, హుస్సేన్ అనే యువకులు శుక్రవారం ఉదయం ఆర్కే బీచ్‌లో స్నానానికి దిగారు. అయితే సముద్ర అలల ఉధృతికి వారు నీటిలో మునిగిపోవడం గమనించిన బీచ్ లైఫ్‌గార్డ్స్ ధనరాజు, నవీన్, ఆనంద్, లక్ష్మణరావు, కేపీ వాసు వెంటనే రంగంలోకి దిగారు. నలుగురు యువకులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. అనంతరం వారికి ప్రథమ చికిత్స అందించారు. ఆ తర్వాత వారిని పోలీసులకు అప్పగించారు. పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించిన అనంతరం వారిని పంపించివేశారు.

వైఎస్ జగన్‌తోనే ప్రజలకు మేలు


వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మల్కాపురం: ఇచ్చిన మాట నిలబెట్టుకునే సత్తా కూటమి నాయకులకు లేదని, తిరిగి వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని పార్టీ 59వ వార్డు అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ అన్నారు. వార్డులోని ములగాడ హౌసింగ్ కాలనీ కొండ ప్రాంతంలో గల వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో గెలిచి రాష్ట్రానికి మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని, వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం రావాలని ప్రార్థిస్తూ పూజలు చేశామన్నారు. కార్యక్రమంలో ఎం.పెంటారావు, సంపత్‌కుమార్, శేఖర్, ఎదుర సత్యనారాయణ, మడక అప్పారావు, అర్జున్, కోరాడ శ్రీను, లోపింటి రమణ, యోగి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులంటే మోదీ సర్కార్‌కు చిన్నచూపు



నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

మల్కాపురం: కార్మికులంటే కేంద్రంలో మోదీ సర్కార్‌కు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి చిన్న చూపని సీఐటీయూ జిల్లా నాయకుడు ఆర్.లక్ష్మణమూర్తి అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు ఆపాలని డిమాండ్ చేస్తూ మల్కాపురం సీఐటీయూ జోన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హెచ్‌పీసీఎల్ గేటు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమను నమ్ముకుని వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులు జీవిస్తున్నారని, మూడు నెలల నుంచి దశల వారీగా వారిని తొలగిస్తూ వారిని రోడ్డు పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకాలం పరిశ్రమను నమ్ముకుని పనిచేస్తున్న కార్మికులు ఏమైపోయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పరవాలేదన్నారు. మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయం మంచిది కాదని, దానిని మార్చుకోవాలని, లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే!


ప్రమాదకరంగా కాలువ


ప్రమాదకరంగా ఉన్న కాల్వ డక్ట్

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు బాజీ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలి సుసర్ల కాలనీ వైపు వెళ్లే రహదారిలో కాల్వ డక్ట్ ప్రమాదకరంగా ఉంది. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు స్టాపర్లు అడ్డు పెట్టి సుసర్ల కాలనీ వైపు వెళ్లే రహదారిని టూ వీలర్స్‌కు మాత్రమే అనుమతించేవారు. ప్రస్తుతం వాటిని తొలగించారు. సుసర్ల కాలనీ వైపు వెళ్లే రహదారి బాజీ జంక్షన్ వద్ద పెద్ద స్పీడ్ బ్రేకర్ వేశారు. ఉదయం సాయంత్రం వేళలో అటు నుంచి ఇటు నుంచి వెళ్లే వాహనాలతో ఈ రహదారి రద్దీగా మారుతుంది. బాజీ జంక్షన్ వద్ద రహదారి కార్నర్‌లో కాల్వ పై డక్ట్ శ్లాబ్ తీసి ఉండడంతో ద్విచక్ర వాహనదారులు స్పీడ్ బ్రేకర్ ఎక్కించే క్రమంలో వాహనాలను నియంత్రించలేక అదుపుతప్పి గాయాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జోన్– 8 ప్రజా పనుల విభాగం అధికారులు స్పందించి కాల్వపై డక్ట్ వేసి వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు బీచ్ రోడ్డులో యోగా ఈవెంట్

మహారాణిపేట: యోగాంధ్ర వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం ఆర్కే బీచ్ రోడ్డులోని శాశ్వత వేదిక వద్ద జిల్లా స్థాయి యోగా ఈవెంట్ జరగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. ఈవెంట్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ హరేందిర ప్రసాద్ పిలుపునిచ్చారు.